## సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలందరూ

# సహకరించాలి

- నోడల్ అధికారిగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్
- పర్యవేక్షణ అధికారిగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




**జనగామ నవభూమి ప్రతినిధినవంబర్(7)** సమగ్రకుటుంబ సర్వేకు జిల్లాలోని ప్రజలం ధరు సహకరించగలరని జిల్లాకలెక్టర్ రిజ్వా న్ భాషా షేక్ కోరుతున్నారు.ఈసందర్భంగా గురువారం, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మంది రంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లాకలెక్టర్ మీడియాసమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయం, కులసర్వే(సమగ్ర ఇంటింటి కుటుంబసర్వే)ను చేపట్టిందన్నారు. ఈ సర్వే ప్రక్రియలో భాగంగా జిల్లాల్లో ఈనెల6 నుంచి 8వతేదీ వరకు ఇంటింటి జాబితా రూపొంది స్తున్నామన్నారు. ఈనెల 9 నుంచి సమగ్ర ఇంటింటి సర్వే నమోదు ప్రక్రియ ప్రారంభమవుతుందని 18వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. జిల్లాలో ఈసర్వేకు నోడల్అధికారిగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, పర్యవేక్షణ అధికారిగా అదనపు కలెక్టర్(రెవెన్యూ)రోహిత్ సింగ్లు వ్యవహరి స్తారన్నారు. ఈసర్వే పట్ల జిల్లా యంత్రాంగం ఎంతగానో శ్రమిస్తోందన్నారు. ఈసర్వేప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని, అందుకోసం మూడంచెల పర్యవేక్షణ టీమ్లను నియమిం చినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి 150 కుటుంబాలకు ఒక ఎన్యూమరేటర్, పదిమంది ఎన్యుమరేటర్లకు ఒక సూపర్వై జర్,అలాగే మండల ప్రత్యేక అధికారులను జిల్లాస్థాయి నోడల్ అధికారులు పర్యవేక్షి స్తా రనితెలిపారు. అదేవిధంగాజిల్లాలోపదిశాతం రిజర్వ్ తో1156ఎన్యుమరేటర్లు116 సూపర్వైజర్లు 12మందిమండలప్రత్యేకఅధికారులు, మున్సిపాలిటీలో మొత్తం 30 వార్డులకు ఐదుగురు ప్రత్యేక అధికారులను కేటాయిం చామని వివరించారు. ప్రతి ఇంటికి స్టికర్లు తప్పనిసరిగా అతికిస్తామన్నారు. ఎన్యుమెరేటర్లకు,సూపర్వైజర్లకు శిక్షణ ఇచ్చామని, బుధవారం 65,064 కుటుంబాలను సర్వే చేసినసమాచారంసేకరించామన్నారు. ఇందులో భాగంగాపార్ట్-1లో కుటుంబ యజమానికి సంబంధించిన కులం, మొబైల్ నంబర్, విద్య,ఉపాధి,కులవృత్తులు,ఆదాయం,పన్నుభూములు,బ్యాంకుఖాతాలు,విద్య,ఉపాధిలో పొందిన రిజర్వేషన్, పొందిన పథకాలు, రాజకీయనేపథ్యం, వలసలు ఇలా వివరాలు సేకరిస్తామనిఅన్నారు. పార్ట్-2లో కుటుంబ వివరాలకు సంబంధించినపొందినరుణాలు, వ్యాపారాలు, నివాసం, స్థిర, చరాస్తి, తదితర వివరాలనుసేకరిస్తామని, జిల్లా ప్రజలందరూ రేషన్,ఆధార్,ధరణి, పొలిటికల్కు సంబం ధించినపత్రాలనుమాత్రమేచూస్తామని,ఎటువంటి ప్రలోభాలకుగురికావొద్దని, ప్రజల వివ రాలన్నీ గోప్యంగా ఉంచుతామని, స్వేచ్ఛగా తమ వివరాలను తెలపాలని కోరారు. అదే విధంగా ప్రజల్లోఅపోహలను తొలగించి,చైత న్యపరచాలని,తమకుసహకరించాలని పాత్రి కేయులకు విజ్ఞప్తి చేశారు. ఎక్కడైనా ఏదైనా సమస్యతలెత్తితే తమదృష్టికివెంటనేతీసుకు రావాలనితెలిపారు. ఈసమావేశంలో జిల్లా పౌరసంబంధాల అధికారి పల్లవి, అదనపు పౌరసంబంధాల అధికారి శ్రీనివాస్ రావు, పాత్రికేయులు పాల్గొన్నారు.

# నియామకాలు నిలిపివేయాలి




# నవభూమి వరంగల్ అనుబంధం



08 నవంబర్,2024 శుక్రవారం పేజీలు:6

www.epaper.navabhoomi.in


## కుటుంబ సర్వేను సందర్శించిన జిల్లా అడిషనల్

# కలెక్టర్ విజయలక్ష్మి



**కాటారం,నవంబర్ 7 నవభూమి ప్రతినిధి:**కాటారం మండలం లోని దన్వాడ,గారెపల్లి గ్రామాలలో జరుగుతున్న సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి, రాజకీయ,కుల,కుటుంబ సర్వే ను గురువారం రోజున జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి సందర్శించి అధికారులకు పలు సూచనలు,సలహాలు జారీ చేశారు. సమగ్ర కుటుంబ సర్వేకు అన్ని గ్రామాల ప్రజలు అధికారులకు సహకరించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు. సర్వే ద్వారా సేకరించిన సమాచారం గోప్యంగా ఉంచడం జరుగుతుందని,ఎవరికి సమాచారం వెల్లడి చేయడం జరుగదని తెలిపారు. అందువల్ల ప్రజలు సర్వే లో వివరాలు ఇచ్చే సమయంలో ఆందోళన చెందడం అవసరం లేదని స్పష్టం చేశారు. సర్వే కోసం వచ్చిన ఎన్యుమారెటర్లకు సరైన సమాచారాన్ని ఇచ్చి సహకరించాల్సిందిగా ఆమె కోరారు. ఈ నెల 8 వ తేది వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందన్నారు. అనంతరం ఈ నెల 9 వ తేది నుండి ప్రభుత్వం ఇచ్చే ఫారం ప్రకారం వివరాలు సేకరిస్తామని అన్నారు. ఇండ్ల జాబితా తయారి సంధర్భంగా ఇంటిని సంధర్శించినట్టుగా స్థిక్కర్ అతికించామని తెలిపారు. సర్వే ఫారం లో పూర్తి వివరాలను నమోదు చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం ఎంపిడిఓ అడ్డూరి బాబు,మండల పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామి, పంచాయతీ కార్యదర్శులు,సిబ్బంది పాల్గొన్నారు.



## కాటారం ఎక్సైజ్ స్టేషన్‌లో పట్టుబడ్డ వాహనాలకు నేడే వేలంపాట

**కాటారం,నవంబర్ 7 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ ఆద్వర్యంలో కాటారం ఎక్సైజ్ స్టేషన్ లో వివిధ కేసుల్లో పట్టుబడ్డ వాహనాలకు తేది.08/11/2024 శుక్రవారం రోజున ఉదయం 11 గంటలకు కాటారం లోని ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో వేలం పాట నిర్వహించబడినని కాటారం ఎక్సైజ్ ఎస్ఐ బి.కిష్టయ్య ఒక ప్రకటనలో తెలిపాడు.ఈ వేలం పాటలో పాల్గొనేవారు ధరావతు 50 శాతం సొమ్మును ముందుగా చెల్లించి,మిగితా 50 శాతం సొమ్మును వాహనం పొందిన తర్వాత వెంటనే అదేరోజు చెల్లించాలని తెలిపారు.వేలంలో వాహనాన్ని పొందిన వారు జిఎస్టి కూడా చెల్లించాలని,తుక్కు వాహనాలను మాత్రం కట్ చేసిన తర్వాతనే తీసుకెళ్లాలని కాటారం ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్ఐ బి.కిష్టయ్య తెలిపాడు.

## అనుముల తిరుపతిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలసిన ఎర్రబెల్లి రాఘవరావు



**పాలకుర్తి నవభూమి నవంబర్ 7:** పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరువ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకార%శీ%తోనూతనంగాబాధ్యతలుచేపట్టిన అనుమల తిరుపతి రెడ్డిని కొడకండ్ల మాజీ మార్కెట్కమిటీచైర్మన్ ఎర్రబెల్లి.రాఘవరావు మర్యాద పూర్వకంగా కలసి గురువారం శాలువాతో ఘనంగా సన్మాని%శీ%చి.ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్పార్టీసీనియర్నాయకులు పులి.గణేష్ గౌడ్, వర్రె.వెంకన్న,పసులాది.వెంకటేష్, లోనే శ్రీనివాస్, మొగుళ్ల కుమార్ గౌడ్, గుగులోతు దేవోజి, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి స్టాపర్స్ ఏర్పాటు

### ఎస్సై దూలం పవన్ కుమార్

**పాలకుర్తి నవభూమి నవంబర్ (7)** జిల్లాలోని పాలకుర్తి నుండి తొర్రూర్కు వెళ్లే మార్గంలో వావిలాల మూలమలుపు వద్ద యాక్సిడెంట్ జరిగే ప్రదేశంలో వాహనాలు నెమ్మదిగా వెళ్లేవిధంగా స్టాపర్లను ఏర్పా టు చేసి,ప్రమాదాలు జరుగుస్థలం నుంచి నెమ్మదిగా వెళ్ళమని యాక్సిడెంట్ ప్రోన్ ఏరియని ఫ్లెక్సీ ని కట్టించడం జరిగిందని పాలకుర్తి ఎస్సై పవన్ కుమార్ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కానిస్టేబుల్ రాజ్కుమార్ పాల్గొన్నారు.




### ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యోగ

# నియామకాలు నిలిపివేయాలి

- నిర్మాణపరంగా మాదిగ ప్రజల్ని సంఘటితం చేద్దాం
- ముఖ్య అతిథి ఎంఎస్పి జాతీయ నేత మంద కుమార్ మాదిగ
- అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం
- ఎస్సీ వర్గీకరణ అమలులోకి తీసుకువచ్చిన తరువాతనే ఉద్యోగాలు భర్తీ చేయలి
- ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర భిక్షపతి మాదిగ డిమాండ్



**కాటారం,నవంబర్ 7 నవభూమి ప్రతినిధి:**ఏం ఆర్ పి ఎస్ ,ఎంఎస్పీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో గురువారం రోజున కాటారం మండల కేంద్రం లోని జివెల్ ఫంక్షన్ హాల్ లో మంతెన చిరంజీవి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా బొర్ర బిక్షపతి మాదిగ ఎమ్మార్పీఎస్, జాతీయ అధికార ప్రతినిధి మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి ఎస్సీ వర్గీకరణ అమలులో చేయడంలో దేశంలోనే తొలి రాష్ట్రంగా తెలంగాణను నిలబెడతామని అసెంబ్లీ లో ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టు కోలేదని అన్నారు.ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేసి మాదిగలకు ద్రోహం చేశాడని అన్నారు.ఎస్సీ రిజర్వేషన్ కేటగిరి లోని టిచర్ పోస్టుల్లో 80% పైగా మాల లకే చెందాయని అన్నారు.రేవంత్ రెడ్డి మాలల ఒత్తిడికి తలొగ్గి ఎస్సీ కేటగిరి ఉద్యోగాలన్ని మాలలకు దోచి పెడుతున్నాడని అన్నారు.తక్షణమే ఉద్యోగాల భర్తీ నిలిపివేయాలని అన్నారు.ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ కు ఎస్సీ వర్గీకరణను వర్తింప జేస్తామని అవసరమైతే అందుకు ఆర్డినెన్సు తీసుకువస్తామని అసెంబ్లీలో ప్రకటించిన రేవంత్ రెడ్డి ఆ ప్రకటనకు ఎందుకు కట్టుబడి లేదు అని ప్రశ్నించారు.కమిటీలు,కమిషన్ల పేరుతో కాల యాపన చేయకుండా తక్షణమే ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలి.అప్పటి వరకు ఉద్యోగ నియామకాలన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణ అమలు కోసం నవంబర్ రెండో వారంలో అన్ని నియోజక వర్గ కేంద్రాల్లో నిరాహార దీక్షలు చేపట్టాలని పిలుపునిచ్చారు. అలాగే నవంబర్ 16 న మంద కృష్ణ మాదిగ గారి మాదిగల ధర్మయుద్ధ రథయాత్ర ప్రారంభమవుతుందని,రాష్ట్ర వ్యాప్తంగా నెల రోజుల పాటు కొనసాగుతుందని,డిసెంబర్ 21 న లక్షలాది మందితో హైదరాబాద్ లో మాదిగల ధర్మయుద్ధ ప్రదర్శన నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమాలన్ని జయప్రదం చేయడానికి నాయకులు కార్యకర్తలు శ్రమించాలని అన్నారు. రాజకీయాలకు అతీతంగా మాదిగ ప్రజల్ని సంఘటితం చేయడానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో బొడ్డు దయాకర్ మాదిగ మాజీ ఎమ్మార్పీఎస్,జాతీయ పొలిటిబ్యూరో





సభ్యులు,వేల్పుల సూరన్న మున్నూరు కాపు ఎంఎస్పీ,జాతీయ నాయకులు, అంబాల చంద్రమౌళి ఎంఎస్పి,జిల్లా ఇన్చార్జి, ఎంఎస్పీ భూపాలపల్లి నాయకులు బొల్లి బాపు మాదిగ,గాజుల బిక్షపతి మాదిగ,నోముల శ్రీనివాస్ మాదిగ,ఏంఆర్ పియస్ జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్ మాదిగ,తిరుపతి,నరేష్, మంథని శ్రీధర్,గద్దల మహేష్,చిన్ని,చిట్యాల సమ్మయ్య,కొటపర్తి శ్రీనివాస్, బొల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి నియోజక వర్గంలో మంత్రి పొంగులేటి

- లేటి.శ్రీనివాస్ రెడ్డి విస్తృత పర్యటన

**జనగామ నవభూమి ప్రతినిధి నవంబర్ (7)** రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూర్ మండల కేంద్రంలో గురువారంవిస్తృతంగా పర్యటించారు.అనంతరం జనగామ, మహ బూబాబాద్ జిల్లాల కలెక్టర్లు సంబంధితఅధి కారులతో కలిసి తొర్రూరులోని మిషన్ భగీ రథ అతిథిగృహంలో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈసంద ర్భంగామంత్రిమాట్లాడుతూ,తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండాజిల్లావ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలని, సన్నరకాలకు సర్టిఫై చేసి కొనుగోళ్లు చేయాల న్నారు,గ్రామీణ ప్రాంతాలలో రైతులకు వ్యవ సాయ విద్యుత్ కనెక్షన్లు త్వరగా మంజూరు చేయాలన్నారు.పాలకుర్తిపరిధిలోని ఇరిగేష న్రిజర్వాయర్లు, కెనాల్లు, ఏదైనామరమ్మతులు ఉంటే వెంటనేచేయాలని కొత్తపనులకు అవ సరంఉన్నచోటప్రతిపాదనలుపంపాలన్నారు, గ్రామీణ ప్రాంతాలలో పంచాయతీరాజ్,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం విభాగాలలో పెండింగ్లో ఉన్న పనులు,ను వెంటనే పూర్తి చేయాలని సిసి రోడ్లకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని, మహబూబాబాద్ జనగామ జిల్లాపరిధిలో ఇంటిగ్రేటెడ్ ఉన్నతపాఠశాలల మంజూరుకి స్థలసేకరణ చేసి ప్రతిపాదనలు వెంటనేపంపాలని సంబంధిత కలెక్టర్లనుఆదే శించారు,భూఅక్రమణాలను గుర్తించి సంబం ధితన వారికి నోటీసులు అందించి చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వభూములపరిరక్షణకు ప్రత్యేకచర్యలు తీసుకోవాలన్నారు, రెండు పడకల గదుల నిర్మాణంలో ఎన్ని సిద్ధంగా ఉన్నాయో?గుర్తించి పంపిణీకి సిద్ధం చేయా లని మిగతా అవసరమైన రెండు పడకల గదులకుప్రతిపాదనలుపంపాలనిసూచించారు.క్షేత్రస్థాయిలో అన్ని శాఖల అధికారులు ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు అధికారులు విధులలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకూడదని అలాంటి వారి పై చర్యలు తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో వరంగల్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు కడియం కావ్య, పోరికా బలరాం నాయక్,ప్రభుత్వవిప్ డోర్నకల్ శాసన సభ్యు లు డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్,పాల కుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, మహబూబాబాద్ జనగామ జిల్లా కలెక్టర్లు అద్వైత్ కుమార్ సింగ్, రిజ్వాన్ భాషా షేక్, తదితర సంబంధిత శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలతో పాటు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియ పర్యవేక్షణ

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్



**జనగామ నవభూమి ప్రతినిధి నవంబర్7:** జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలతోపాటు సమగ్రఇంటింటికుటుంబ సర్వేప్రక్రియ పర్య వేక్షణ గురువారంనిర్వహించడంజరిగిందనీ జిల్లా అదనపు కలెక్టర్( రెవెన్యూ) రోహిత్ సింగ్ తెలిపారు.ఈసందర్భంగా జిల్లాలోని రఘునాథపల్లి మండలం నిడిగొండ,శ్రీమన్నా రాయణపురం,బాంజీపేట,కంచనపల్లి గ్రామా ల్లో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యంకొనుగోలుకేంద్రాలనుఅదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగారైతులుకేంద్రం లో ఆరబోసిన సన్న,దొడ్డురకం ధాన్యం తేమ శాతం,తదితరమౌలికసదుపాయాలగురించి ఆరాతీశారు. అలాగే సరిపడా టార్పాలిన్లు, అందుబాటులో ఉండేవిధంగా చర్యలుతీసు కోవాలన్నారు. కొనుగోలుచేసినధాన్యంకాంటా అవ్వగానే ఎప్పటికప్పుడు రైస్మిల్లులకు తరలించాలన్నారు.ఎటువంటి నిర్లక్ష్యం తగ దని, ఓపీఎంఎస్లో వెంటనే నమోదు చేయా లనికేంద్రనిర్వాహకులనుఆదేశించారు.అనం తరం కొనుగోలుకు సంబంధించిన రిజిస్టర్ లను తనిఖీచేసి, సంబంధితసిబ్బందికి తగు సూచనలుచేశారు.రైతులు ధాన్యాన్ని కొను గోలు కేంద్రాల వద్దనే అమ్ముకొని, మద్దతు ధర పొందాలని, ఎలాంటి ఆందోళన చెంద వద్దని ఆయన తెలిపారు.అనంతరం అదే మండలంలోని నిడిగొండ గ్రామ పరిధిలో గల ఎస్సీ,బీసీకాలనీల్లో సమగ్రఇంటింటికుటుంబ సర్వే నిర్వహణ తీరును పర్యవేక్షించారు.ఈసందర్భంగా ప్రతి ఇంటిని సర్వే చేసి స్టికర్ లను సక్రమంగా అతికించాలని ఎన్యూమరే టర్లకుసూచించారు.ఈసర్వే ప్రక్రియను పార దర్శకంగా నిర్వహించాలనితెలిపారు.ఈకేం ద్రాల పరిశీలనలో సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 12న జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా

**జనగామ నవభూమి ప్రతినిధి నవంబర్7:** జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు జిల్లాఉపాధి కల్పనా కార్యాలయములో ఈ నెల12వతేదిన (మంగళవారం) జాబ్ మేళా ప్రయివేట్ జాబ్స్ నిర్వహించబడును. కె ఎల్ గ్రూప్ హైదారాబాద్ కంపెనీలో ప్లేస్ మెంట్స్ కొరకు ఇంటర్వ్యూలు జరగుతాయి.అర్హత ఆసక్తి గల జనగామ జిల్లా ఉమ్మడి వరంగల్ నిరుద్యోగయువతీయువకులుబయోడాటా రెస్యూములతో పాటు,విద్యార్హత సర్టిఫికట్స్ జిరాక్స్ కాపిలతో ఈనెల12వతేదిన మంగ ళ వారం ఉదయం 10.30గం.లకు జరుగు జాబ్ మేళాకు హాజరు కావలసిందిగా కోరు తున్నారు వివరాలకొరకుసీనియర్అసిస్టెంట్ జే.గీత,ఫోన్నెంబర్ 7995430401ను సంప్ర దించగలరని జిల్లా ఉపాధి శాఖ అధికారి తెలుపుతున్నారు.జనగామలోని కలేక్టరేట్ సమావేశ మందిరం ఎస్8లో సంప్రదించా లని కోరుతున్నారు.

# కేజిబివిలో ఉద్యోగులకు కనీస వేతనం వర్తింపజేయాలి

**కాటారం,నవంబర్ 7 నవభూమి ప్రతినిధి:** కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో పనిచేస్తున్న ఉద్యోగులకు కనీస వేతనం, మినిమం టైమ్ స్కేల్ వర్తింపచేయాలని కేజీబీవీ యూనియన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు చల్ల సునీత,యూనియన్ సభ్యులు విజయ,రాజేశ్వరి, నళిని,కవిత తదితరులు గురువారం నాడు కాటారం మండలంలో పర్యటించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ మేరకు మంత్రి సానుకూలంగా స్పందించారని కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయం ఉద్యోగులు తెలిపారు.



## రైతులకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను

# త్వరితగతిన అందించాలి

- ఇంటిగ్రేటెడ్ హై స్కూల్స్ రెండు పడకల గదుల నిర్మాణం కోసం ప్రతిపాదనలు వెంటనే పంపాలి
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- పెండింగ్లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలి
- అధికారులు అంకితభావంతో పని చేయాలి







**తొర్రూరు–నవభూమి:** గ్రామీణ ప్రాంతాలలో పంచాయతీరాజ్, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం విభాగాలలో పెండింగ్లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు.గురువారం రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాలకుర్తి నియోజకవర్గం, తొర్రూర్ మండల కేంద్రం, మహబూబాబాద్ జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. దంతాలపల్లి మండలం కేంద్రంలోని సహకార శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.అనంతరం జనగామ, మహబూబాబాద్ జిల్లాల కలెక్టర్లు సంబంధిత అధికారులతో కలిసి తొర్రూరులోని మిషన్ భగీరథ అతిథి గృహంలో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధాన్యం కొనుగోలు సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాలను నిర్వహించాలని, సన్న రకాలకు సర్టిఫై చేసి కొనుగోళ్లు చేయలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో రైతులకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు త్వరగా మంజూరు చేయాలని,పాలకుర్తి పరిధిలోని ఇరిగేషన్ రిజర్వాయర్లు, కెనాల్లు, ఏదైనా మరమ్మతులు ఉంటే వెంటనే చేయాలని కొత్త పనులకు అవసరం ఉన్న చోట ప్రతిపాదనలు పంపాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పంచాయతీరాజ్, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం విభాగాలలో పెండింగ్లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని సిసి రోడ్లకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని, మహబూబాబాద్ జనగామ జిల్లా పరిధిలో ఇంటిగ్రేటెడ్ ఉన్నత పాఠశాలల మంజూరుకి స్థల సేకరణ చేసి ప్రతిపాదనలు వెంటనే పంపాలని సంబంధిత కలెక్టర్లను ఆదేశించారు.గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో భూ అక్రమణాలను గుర్తించి సంబంధిత వారికి నోటీసులు అందించి చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రెండు పడకల గదుల నిర్మాణం ఎన్ని సిద్ధంగా ఉన్నాయో గుర్తించి పంపిణీకి సిద్ధం చేయాలని, మిగతా అవసరమైన రెండు పడకల గదులకు నిర్మాణం కు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. క్షేత్రస్థాయిలో అన్ని శాఖల అధికారులు ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు,అధికారులు విధులలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకూడదని అలాంటి వారి పై చర్యలు తీసుకుంటామన్నారు,ప్రజలకు అందించే సేవలపై స్థానిక శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్లు సూచనల మేరకు విధులు నిర్వహించాలని, మంత్రి అధికారులకు సూచించారు,ప్రజలకు విద్యుత్, త్రాగునీరు, విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత అధిక ప్రాధాన్యత కల్పించాలని మంత్రి కలెక్టర్లకు సూచించారు,ఈ సమీక్ష సమావేశంలో వరంగల్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు కడియం కావ్య, పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్, పాలకుర్తి శాసన సభ్యురాలు హనుమండ్ల యశస్విని రెడ్డి, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, మహబూబాబాద్ జనగామ జిల్లా కలెక్టర్లు అద్వైత్ కుమార్ సింగ్, రెజ్వాన్ భాషా షేక్, తదితర సంబంధిత శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైన సిద్ధార్థ విద్యార్థి

**తొర్రూరు–నవభూమి:** రాష్ట్ర స్థాయి 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా క్రీడలు 14 ఏళ్ల లోపు విభాగంలో తొర్రూరు డివిజన్లోని సిద్ధార్థ హైస్కూల్ లో 7వ తరగతి చదువుతున్న టి. విక్రాంత్ బిల్వార్ అనే విద్యార్థి ఫెన్సింగ్ క్రిడలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని పాఠశాల కరస్పాండెంట్ శ్రీ ముత్తినేని జయప్రకాష్ తెలిపారు. పాఠశాల నుండి నలుగురు బాలురు పాల్గొనగా విక్రాంత్ రాష్ట్ర స్థాయిలో నాల్గవ స్థానాన్ని కైవాసం చేసుకొని, తెలంగాణ రాష్ట్రం తరపున జాతీయ స్థాయి పోటీలలో తలపడనున్నట్లు తెలిపారు. 12 నుండి 16 వ తేదీలో జమ్మ- కాశ్మీర్ రాష్ట్రంలోని జమ్మూలో జరిగా జాతీయ స్థాయి ఫెన్సింగ్ క్రీడల పోటీల్లో పాల్గొనడం కోసం విక్రాంత్ కృషి చేస్తున్నాడని చెప్పారు. రాష్ట్ర స్థాయి క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి ని పాఠశాల చైర్మెన్ ముత్తినేని సోమేశ్వర్ రావు, విద్యార్థుల తల్లి దండ్రులు, పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది అభినందించి జాతీయ స్థాయిలో కూడా ఎంపిక కావాలని ఆకాంక్షించారు.



## పత్తి రైతులకు సీసీఐ ద్వారా మద్దతు ధర కల్పించాలి

**పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగద్దు**

**కాటారంలో మీనాక్షి కాటన్ మిల్, సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**







**కాటారం,నవంబర్ 7 నవభూమి ప్రతినిధి:**కేంద్ర ప్రభుత్వం విదేశాల నుండి పత్తి దిగతులను నిలిపివేసి తెలంగాణ రాష్ట్రంలో రైతులకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా చర్యలు తీసు కోవాలని తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు డిమాండ్ చేశారు.దేశం లో ఎక్కువ సంఖ్య లో రైతులు పత్తి పంటను పందించగా అధిక మొత్తంలో నిలువలు పేరుక పోయాయని వెంటనే ఇతర దేశాల నుంచి పత్తి దిగుమతులను నిలిపి వేసి తెలంగాణ రైతాంగానికి మేలు చేయాలని కోరారు.గురువారం రోజున ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం లో గల మీనాక్షి కాటన్ ఆగ్రో టెక్ ఇండస్ట్రీస్ ప్రారంభించారు.అనంతరం ఇదే కాటన్ మిల్ లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఎంతో కష్టపడి పండించిన పత్తి రైతులకు సీసీఐ ద్వారా రైతులకు మద్దతు ధర 7520/- రూపాయలు కల్పించాలని,రైతులను కష్ట పెట్టవద్దని,ఎలాంటి ఇబ్బందులూ రాకుండా చూడాలని మంత్రి కొనుగోలు దారులను ఆదేశించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కూడా రైతులకు ఎలాంటి ఇబ్బందులూ రాకుండా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,వ్యవసాయ మార్కెట్ అధికారులు,కాటన్ కార్పొరేషన్ అధికారులు,వివిధ శాఖల అధికారులు,రాజకీయ నాయకులు,వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

### సృజనాత్మకతను వెలికి తీయడానికే చెక్కుముకి

# సైన్స్ టాలెంట్ టెస్ట్

◆ **మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య**



**తొర్రూరు, నవభూమి:** విద్యార్థుల్లో అంతర్గతంగా దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి చెక్కుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ఉపయోగపడుతుందని తోరూర్ మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య అన్నారు. జనవిజ్ఞాన వేదిక తొర్రూరు మండల అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం పాఠశాల స్థాయిలో చెకుముఖి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రశ్నాపత్రాల విడుదల స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపల్ విజయ రత్నమాల అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఈఓ సీల్డ్ కవర్లో ఉన్న ప్రశ్నాపత్రాలు జెవివి మండల అధ్యక్షులు రమేష్, జెవివి జిల్లా ఉపాధ్యక్షులు రాయిపల్లి యాకయ్య, ప్రిన్సిపల్ విజయ రత్నమాల లతో కలిసి రిలీజ్ చేస్తూ ఎంఈఓ మాట్లాడుతూ ప్రతి పిల్లవాడిలో అంతర్లీనంగా ప్రతిభ దాగి ఉంటుందని ఈ ప్రపంచంలో ప్రతిదీ సైన్స్ తోటే మమేకమవుతుందని అందరూ కూడా శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని ఉత్తమ వివేకవంతమైన పౌరులుగా ఎదగాలని అన్నారు. మండల అధ్యక్షులు తాళ్లపెల్లి రమేష్ గారు మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు రెసిడెన్షియల్ పాఠశాలలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ చాలా స్థాయిలో నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా ఉపాధ్యక్షులు రాయిపల్లి యాకయ్య మాట్లాడుతూ తొరూరు మండలంలో ఉన్నటువంటి అన్ని పాఠశాలలో కలిపి 2800 వందల మంది విద్యార్థులు చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ని రాయడం జరిగిందని, ఈ సందర్భంగా టెస్ట్ నిర్వహించిన వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సహకరించిన సైన్స్ మరి ఇతర ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులందరికీ కూడా పేరుపేరునా జనవిజ్ఞాన వేదిక పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ మౌనిక, ఉపాధ్యాయులు జన విజ్ఞాన వేదిక తొర్రుర్ ప్రధాన కార్యదర్శి కోటగిరి కుమార్, కోశాధికారి ఎద్దు వెంకన్న, చెకుముకి కన్వీనర్ ముత్తులింగం తదితరులు పాల్గొన్నారు.

# వ్యాక్సినేషన్‌తో వ్యాధిని అరికట్టవచ్చు




## డా.నాగేశ్వరరావు

**జనగామ నవభూమి ప్రతినిధి నవంబర్(7)** చిన్న పిల్లలు యువకులకు ముందస్తు వాక్సి నేషన్ చేయడంవల్ల టైఫాయిడ్లాంటి వ్యాధు లను అరికట్టవచ్చునని చిల్డ్రన్ స్పెషలిస్ట్ సీనియర్ డాక్టర్ లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్అధ్యక్షుడు లయన్ డాక్టర్ పి.నాగేశ్వ రరావు అన్నారు. గురువారం ఉదయం ఏక శిలా పబ్లిక్ స్కూల్ ఆవరణలో లయన్స్ క్లబ్ జనగామ ఆభాద్, సురక్ష వెల్ఫేర్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన టైఫాయిడ్ వ్యాక్సినేషన్ కార్యక్రమానికి ముందు జరిపినఅవగాహాన సదస్సుకు ఆయనఅధ్యక్షతవహించారు.ఆరోగ్యంగా ఉండాలని కోరు కునే ప్రతి ఒక్కరగావ రిశుద్ధ వైనసీరం, ఆహారం తీసుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కన్న.పరశురాములు పాల్గొనిశిబిరాన్నిప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ, టీకామందు వితరణ కార్యక్రమం గత కొన్నిసంవత్సరాలుగా సురక్ష వెల్ఫేర్ సొసైటీతో కలిసి పనిచేస్తు,పాఠశాలల విద్యా ర్థులకు రాయితీపై వాక్సినేషన్ చేయిస్తున్న ఆబాద్ క్లబ్ సభ్యులను అభినందించారు. జోన్ ఛైర్మన్ శ్రీభాశ్యం రఘు మాట్లాడుతూ ఈసంవత్సరం జోన్ పరిదిలో ఉన్న నాలుగు క్లబ్ల ద్వారా దత్తత పాఠశాలలన్నిటిలో టైఫా యిడ్ వాక్సినేషన్ చేయించుటకు క్లబ్ల సార ధులనుకోరారు. ఈకార్యక్రమంలో ఏకశీల విద్యాసంస్థల కరస్పాండెంట్ కార్యదర్శి లయన్ చిర్ర ఉపేందర్ రెడ్డి, రామకృష్ణ, అబాద్ క్లబ్ కోశాధికారి పులగం సురేశ్, సురక్షవెల్ఫేర్ సొసైటీ వ్యాక్సినేషన్ వైద్యుడు డా.కార్తీక్, సంతోష్లు పాల్గొన్నారు.ఈశిబిరంలో 570మంది విద్యార్థులకు రాయితీపై వాక్సి నేషన్ చేసినట్లు సురక్షవెల్ఫేర్ సొసైటీ కో ఆర్డి నేటర్ ఆర్.కర్నాకర్ తెలిపారు.

# పలు విద్యా సమస్యలపై మంత్రి శ్రీధర్ బాబుకు వినతిపత్రం

**కాటారం,నవంబర్ 7 నవభూమి ప్రతినిధి:**కాటారం సబ్ డివిజన్ పరిధిలోని వివిధ విద్యా సంస్థలలో చదువు కుంటున్న విద్యార్థిని, విద్యార్థులకు ఎస్సీ,ఎస్టీ,బీసీ మేనేజ్మెంట్ హాస్టల్ల ను నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డు స్మరన్ కోరారు.ఈ మేరకు గురువారం రోజున కాటారం మండలంలో పర్యటించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందజేశారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు స్మరన్ విలేకరులకు వివరించాడు. కాటారం మండలంలో దామెరకుంట సోషల్ వెల్ఫేర్ గురుకులానికి స్వంత భవనం నిర్మించాలని కోరారు.గత 10 సంవత్సరాల నుండి నిర్మాణ పనులు కొనసాగుతున్న మహాముత్తారం దొబ్బలపాడు మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్ నిర్మాణం పనులు వెంటనే పూర్తి చేయాలని ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డు స్మరన్ డిమాండ్ చేశారు.భారత విద్యార్థి సమైక్య ( ఎస్ఎఫ్ఐ ) జిల్లా అద్యక్షులు బొడ్డు స్మరన్ మాట్లాడుతూ నాలుగు మండలాలకు కేంద్రంగా విద్యా రంగంకు సంబందించిన ఇంటర్ తో పాటు ఐటిఐ, పాలిటెక్నిక్,పారామెడికల్, ఒకేషనల్ డిగ్రీ,ప్రభుత్వ ప్రవేట్ కలాశాలలలో వందల సంఖ్యలో విద్యార్థులు కాటారం మండల కేంద్రంలో విద్యను అభ్యసిస్తున్నారని,ఎస్సీ,ఎస్టీ, బీసీ విద్యార్థులకు ప్రతి రోజు బస్ ఛార్జీలు లేక, రూమ్స్ లో ఉండి చదువుకునే స్థోమత లేక,విద్య ను మధ్యలో ఆపి వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కాటారం డివిజన్ కార్యదర్శి కిషోర్,ముత్తారం మండల అధ్యక్షుడు శ్రావణ్, డివిజన్ కమిటీ సభ్యుడు తరుణ్ పాల్గొన్నారు.



# ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డికి ఆత్మీయ సన్మానం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు





**కాటారం,నవంబర్ 7 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రం లోని బిఎల్ఎం గార్డెన్ లో గురువారం రోజున గాండ్ల ( రెడ్డి గాండ్ల)కులస్థుల ఆద్వర్యంలో ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి కి ఏర్పాటు చేసిన సన్మాన సభ లో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ ప్రాంత రెడ్డి గాండ్ల కులానికి చెందిన అయిత ప్రకాష్ రెడ్డికి ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇచ్చినందుకు గాను రెడ్డి గాం న్ల కులస్థుల ఆద్వర్యంలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ధన్యవాదాలు తెలియ జేసారు.ఐత ప్రకాష్ రెడ్డి వాళ్ళెంకుంట సర్పంచ్ గా,మండల అధ్యక్షునిగా,కాంగ్రెస్ పార్టీ లో వివిధ పదవులు పొంది,జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిగా,ప్రస్తుతం శ్రీధర్ బాబు ఆశీసులతో తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ గా కొనసాగుతున్న ప్రకాష్ రెడ్డి నీ కులస్థులు అభినందించారు.అనంతరం ఐత ప్రకాష్ రెడ్డి కి శాలువాలతో సత్కరించి గజమాల తో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, వివిధ మండలాల నుండి,ప్రక్క జిల్లాల నుండి కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,అధికారులు, మహిళా కార్యకర్తలు,వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు,వ్యాపార వాణిజ్య వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి

### ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు వినతిపత్రం సమర్పించిన ఉద్యోగులు



**కాటారం,నవంబర్ 7 నవభూమి ప్రతినిధి:** ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో పని చేస్తున్న అతిథి అధ్యాపకుల సమస్యలపై ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును కలిసి అధ్యాపకులు వినతిపత్రం అందజేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో గురువారం ఒక కార్యక్రమానికి హాజరైన ఐటీ మంత్రి శ్రీధర్ బాబును అతిథి అధ్యాపకులు కలిసి సమస్యలు వివరించారు. ఇందులో ప్రధానంగా టీజీపీఎస్సీ ద్వారా నియమించబడే జూనియర్ లెక్చరర్ పోస్టులతో సంబంధం లేకుండా రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న అతిథి అధ్యాపకులను కొనసాగిస్తూ మేనిఫెస్టో లో చెప్పిన విధంగా గౌరవ వేతనాన్ని పెంచాలని కోరారు. ఉద్యోగ భద్రత కల్పిస్తూ,ఎంటిఎస్ చేయాలని విన్న విస్తూ వినతి పత్రం అందజేశారు.ఈ విషయంపై మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ మీకు తప్పకుండా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని అధ్యాపకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మహాదేవపూర్,భూపాలపల్లి కళాశాల లకు చెందిన అతిథి అధ్యాపకులు సమ్మయ్య, కర్ణాకర్,శైలజ,నాగలక్ష్మి,పోచయ్య,సిద్ధం పిన్నయ్య పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమ ప్రభుత్వ లక్ష్యం

- తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా తిరుపతిరెడ్డి బాధ్యతలు స్వీకరణ
- ప్రమాణ స్వీకారోత్సవంలో రెవెన్యూ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి









**తొర్రూరు, నవభూమి:** రైతులు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రెవెన్యూ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా తిరుపతిరెడ్డి ప్రమాణ స్వీకారోత్సవానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని ప్రసంగించారు.పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసమే కృషి చేస్తున్నామని అన్నారు.ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీ ఉచిత విద్యుత్తు ఉచిత బస్ సర్వీసు అందిస్తున్నామని చెప్పార. పదేళ్లలో చేసిన అప్పుకు వడ్డీ చెల్లిస్తూ అభివృద్ధి చేస్తుంటే బదనం చేస్తున్నారు. నెల రోజుల్లో స్మార్ట్ కార్డు అదే ప్రభుత్వ పథకాలకు అర్హత కార్డు అని అన్నారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమని, నెల రోజుల్లో పూర్తిస్థాయిలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పారు.నెల రోజుల్లో ధరణి ప్రక్షాళన చేస్తాం ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటున్నాం,ఎట్టి పరిస్థితుల్లో రైతుబంధు తీసివేయం ఇచ్చిన హామీలకు కట్టుబడి అహర్నిశలు కృషి చేస్తున్నామని చెప్పారు. అన్ని వర్గాలకు అండగా ఉంటూ సంక్షేమాన్ని ముందుకు తీసుకెళుతున్న కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. పేద విద్యార్థుల కోసం 40% మెస్ చార్జీల పెంచడం జరిగిందని తెలిపారు.దీపావళి తర్వాత బాంబులకు ఎందుకు ఉలిక్కి పడుతున్నారో ఆలోచన చేయాలని అన్నారు.చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని,తప్పు చేసాము అనుకుంటే సరెండర్ కావాలని అన్నారు.వరంగల్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని,వరంగల్ జిల్లా మామునూరులో ఎయిర్ పోర్ట్ కు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.దొంగ చాటుగా ఎవరి కాళ్లు పట్టుకోను, పట్టుకోలేదని,ఖమ్మం జిల్లాలో తాను పార్టీలో చేరుతున్నప్పుడు నా లక్షలాది కార్యకర్తల సమక్షంలో నీవు పక్కన ఉండగానే నీ తండ్రి కాళ్లు పట్టుకున్నాని, నమ్మించి మోసం చేస్తే నా ఖమ్మం జిల్లా ప్రజలు మీకు తగిన బుద్ధి చెప్పారని తెలిపారు. పదవిపోవడంతో పాదయాత్రలు అంటూ తిరుగుతున్నారని, పదేళ్లలో ప్రజలు మీ కార్యకర్తలు నాయకుల సమస్యలు గుర్తు రాలేదా అని అన్నారు.నీ పాదయాత్ర మోకాళ్ల యాత్రను స్వాగతిస్తున్నామని అన్నారు.














# ప్రగతి ప్రణాళికల రూపకల్పన కోసమే సమగ్ర కుటుంబ సర్వే

◆ రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**కాటారం,నవంబర్ 7 నవభూమి ప్రతినిధి:**ప్రజల అభివృద్ధి,సంక్షేమానికి ప్రభుత్వం ప్రగతి ప్రణాళికల రూపకల్పన కోసం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపట్టిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. గురువారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు దిశగా ప్రభుత్వం క్రమ పద్ధతిలో చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్య, ఆరోగ్యశ్రీ పరిధి పది లక్షలకు పెంపు వంటి పథకాలను అమలు చేశామని అన్నారు. రైతులకు 2 లక్షల వరకు ఉన్న రుణాలను పూర్తిగా మాఫీ చేస్తూ,18 వేల కోట్ల పైగా నిధులు జమ చేశామని అన్నారు.ప్రస్తుత ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ నుంచి ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సన్న రకం వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ప్రకటించిందని అన్నారు. గతంలో మాదిరిగా మిల్లుల వద్ద రైతులకు ఎటువంటి కోతలు లేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టామని అన్నారు. నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయడం జరుగుతుందని,48 గంటల వ్యవధిలో రైతులకు ధాన్యం డబ్బులు చెల్లించే విధంగా చర్యలు తీసుకున్నామని మంత్రి తెలిపారు.రైతులు కూడా భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యాన్ని ఆర బెట్టుకుని నిర్ణీత తేమ శాతం వచ్చిన తరువాత కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి కోరారు. భవిష్యత్తులో ప్రజల కోసం ప్రణాళికల తయారు చేసేందుకు అంకెలు చాలా అవసరమని,ఇందు కోసం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే అమలు చేయడం జరుగుతుందని అన్నారు.హౌస్ లిస్టింగ్ పూర్తి చేసిన తరువాత స్టిక్కర్ వేయని ఇండ్లను గుర్తించి వాటికి గల కారణాలను తెలుసుకుని చర్యలు తీసుకుంటామని అన్నారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేతో ప్రస్తుతం అందుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు గాని,భవిష్యత్తులో అమలు చేసే పథకాలకు ఎటువంటి సంబంధం లేదని, సర్వే వల్ల పథకాలు ప్రజలు కోల్పోతారని కొంతమంది అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని, ఇటువంటి అపోహలను ప్రజలు నమ్మవద్దని మంత్రి శ్రీధర్ బాబు కోరారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు





**కాటారం,నవంబర్ 7 నవభూమి ప్రతినిధి:**మళహార్ రావు మండలం కొండంపేట గ్రామంలో గురువారం రోజున వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ గ్రామ రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కష్టపడి పండించిన పంటను దళారులను నమ్మి, అమ్మి మోసపోవద్దని కోరారు.కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుంది అన్నారు.వరి ధాన్యం క్వింటాలుకు ఏ గ్రేడ్ రకానికి రూ.2320, బి గ్రేడ్ వరి ధాన్యానికి రూ.2300 మద్దతు ధర లభిస్తుందన్నారు.రైతులు పండించిన తమ పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు.కార్యక్రమంలో అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,గ్రామ రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# అఖండజ్యోతి వాల్ పోస్టర్ని ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి

## తెలంగాణరాష్ట్రమంత్రి,పొంగులేటి.శ్రీనివాస్ రెడ్డి

**పాలకుర్తి నవభూమి నవంబర్ 7:** జిల్లాలోని పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మి నర సింహస్వామీ ఆలయ గుట్టపై ఈ నెల15న నిర్వహించనున్న అఖండ జ్యోతి దర్శనం వాల్ పోస్టర్ను రెవెన్యూ,గృహనిర్మాణ శాఖ మంత్రిపొంగులేటి శ్రీనివాస్రెడ్డి ముఖ్యఅతిథు లుగా పాల్గొని తొర్రూర్లో గురువారం ప్రార%శీ% భించారు..మంత్రితో పాటు ప్రభుత్వ విప్, ఏమ్మెల్యే రామచంద్రనాయక్, వరంగల్ఎంపి,డాక్టర్.కడియ%శీ%.కావ్య,పాలకుర్తి ఎమ్మెల్యే మామీడాల. యశస్వినిరెడ్డి,ఎమ్మేల్యే మురళీ నాయక్లుకలసిపాల్గొన్నారు.ఈకార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది.మోహన్ బాబు,అర్చ కులు డివిఆర్ శర్మ మత్తగజం నాగరాజు, ఆలయ సూపర్డెంట్ కొత్తపల్లివెంకటయ్య,లు పాల్గొన్నారు.



# ఇరిగేషన్, రెవెన్యూ, ఎగ్జిక్యూటివ్ శాఖ అధికారులతో కడియం శ్రీహరి సమీక్ష

◆ మాజీ ఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం

**జనగామ నవభూమి ప్రతినిధి నవంబర్7:** ఇరిగేషన్ రెవెన్యూ ఎగ్జిక్యూటివ్ శాఖ అది కారులతో మాజిముఖ్యమంత్రి,స్టేషన్ ఘన పూర్ ఎమ్మెల్యే కడియం.శ్రీహరి గురువారం కలెక్టరెట్లోని సమావేశ మందిరంలో ముఖ్య అతిథులుగా పాల్గొని సమీక్షించారు.రాబోయే రబీ సీజన్లో చివరి ఆయకట్టు వరకు సాగు నీరందించాలని మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు శ్రీహరి అన్నారు.సమావేశ మందిరంలో జిల్లా కలె క్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్,ఇరిగేషన్,రెవెన్యూశాఖ అధి కారులు ఎగ్జిక్యూటివ్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్టేషన్ఘనపూర్ నియోజక వర్గంలోని కాలువలు పూర్తయినంతవరకు సాగునీర%శీ%దించడమే లక్ష్యంగా పనిచేయా లని అధికారులకు సూచించారు.అశ్వరావు పల్లి రిజర్వాయర్ మెయిన్ కెనాల్, స్టేషన్ ఘనపూర్ నుండి నవాబుపేట వెళ్లే మెయిన్ కెనాల్ వరకు డిస్ట్రిబ్యూటరీస్లోని పూడిక తీత పనులను, నవాబుపేట రిజర్వాయర్ కిందఉన్నఆయకట్టుపనులు,గండిరామారాం లిఫ్ట్ ఇరిగేషన్ పనులు,ప్యాకేజీ6 కింద చేప ట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయా లని అధికారులను ఆదేశించారు. ప్రతి రిజ ర్వాయర్ వద్ద జంగిల్ క్లియరెన్స్, పూడిక తీతపనులు,కాలువలబలోపేతం,మరమ్మతు పనులను 15 రోజుల్లో పూర్తిచేయాలని సంబంధిత ఏజెన్సీలకు సూచించారు.డిసెంబర్ నెలలో అన్ని రిజర్వాయర్ల కింద ఉన్న చెరువులను నింపే కార్యక్రమం చేప ట్టాలన్నారు.జనవరి మొదటి వారంలో అన్ని పంటలకు సాగునీరు అందించే విధంగా ఏర్పాట్లుచేయాలన్నారు.అంతేకాకుండా ఈ నెల చివరలోపు ధర్మసాగర్, ఆర్ఎస్ ఘన పూర్,అశ్వరావుపల్లి,నవాబుపేట గండి రామారం మొదలగు రిజర్వాయర్లలో వాటి సామర్థ్యం మేరకు దేవాదుల నుండి నీటిని ఎత్తిపోసి పూర్తిస్థాయిలో నింపాలన్నారు.ప్రతి ఒక్కరూ అంకితభావంతోపనిచేయాలని సూచించారు.

